## రూ.400 లకే గ్యాస్ వరం



పేద, మధ్య తరగతి ప్రజల ఆర్థిక పరిస్థితి గుర్తించిన సీఎం కేసీఆర్ రాబోయే రోజుల్లో సబ్సిడీపై గ్యాస్ సిలిండర్‌ను రూ.నాలుగు వందలకే ఇస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించారు. ప్రజలను మోసగించిన కేంద్రం ఎల్పీజీ సిలిండర్ ధరలు అమాంతం పదకొండు వందలకు పెంచింది. కేసీఆర్ నిర్ణయం మా లాంటి వారికి ఒక వరంగా భావిస్తున్నాం.

–అంబిక, ఐడీహెచ్ కాలనీ, బోయిగూడ

## మా మద్దతు బీఆర్ఎస్‌కే



మధ్య తరగతి వారికి కుటుంబ పోషణ భారంగా మా రింది. అం దులో ముఖ్యంగా ఎల్పీజీ గ్యాస్ ధరలను కేంద్రం విపరీతంగా పెంచింది. మా లాంటి పేద వారి కోసం సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలో కేవలం రూ.400 కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పడం మాకు ఎంతో ఊరట కలిగించింది. మా మాద్దతు బీఆర్ఎస్‌కే.

–నజ్మా అబ్బాస్ ,బన్సీలాల్‌పేట్

# మంత్రి తలసానికి హ్యాట్రిక్ విజయం ఖాయం



మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసి మద్దతు తెలుపుతున్న పేరెంట్స్ కమిటీ సభ్యులు

బన్సీలాల్‌పేట్, అక్టోబర్ 17 : రాబోయే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధిస్తారని , సనత్‌నగర్ నియోజకవర్గంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుస్తారని పేరెంట్స్ కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం మారేడ్‌పల్లిలోని తన నివాసంలో భోలక్‌పూర్‌లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థుల పేరెంట్స్ కమిటీ సభ్యులు మంత్రి తలసానిని కలిశారు. పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తున్న మంత్రి తలసాని విజయం కోసం తాము మద్దతుగా నిలుస్తామని అన్నారు. విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను సమకూర్చడమే కాకుండా ఇటీవల ఉన్నత పాఠశాల భవన నిర్మాణం కోసం రూ.రెండు కోట్లు మంజూరు చేసినందుకు వారు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. పేద, మధ్య తరగతికి చెందిన విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాలకు తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని మంత్రి వారితో అన్నారు. పిల్లల చదువుపై తల్లిదండ్రులు శ్రద్ధ పెట్టాలని, ఎలాంటి ఆర్థిక భారం లేకుండా ప్రభుత్వం ఉచితంగా నాణ్యమైన విద్య, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం లాంటివి అందిస్తున్నదని తెలిపారు. తరగతి టీచర్‌ను కలిసి పిల్లల గురించి ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు.

## స్వర్ణకారులను వేధించొద్దని ఎన్నికల కమిషనర్‌కు వినతి



ఎన్నికల కమిషనర్ వికాస్‌రాజ్‌కు వినతి పత్రం అందజేస్తున్న జువెల్లరీస్ ఫెడరేషన్ ప్రతినిధులు

బేగంపేట్ అక్టోబర్ 17: ఎన్నికల నియావళి, ప్రవర్తన పేరిట స్వర్ణకారులను వేధించవద్దని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వికాస్‌రాజ్‌కు మంగళవారం వినతి పత్రం అందించినట్టు తెలంగాణ బులియన్ అండ్ జువెల్లరీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జగదీశ్‌ప్రసాద్ వర్మ తెలిపారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ జనరల్ బజార్‌లో ఆయన కార్యాలయంలో వారు మాట్లాడుతూ... ఆభరణాల తయారీ ప్రక్రియలో మెల్టింగ్ స్టోన్ కట్టింగ్, ఫిట్టింగ్ పాలిషింగ్ కోసం వెళ్లే స్వర్ణకారులను వేధించవద్దని కమిషనర్‌ను కోరినట్టు తెలిపారు. ఎన్నికలు రావడం కొత్త కాదని తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల పేరిట వ్యాపార వర్గాలను అనవసరంగా వేధించవద్దని, ఆభరణాలు, బంగారం, వెండికి సంబంధించి సరైన ఆధారాలు ఉన్న వారిని వదిలి పెట్టాలని ఆ వినతిలో పేర్కొన్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ట్రెజరర్ సురేశ్ బోంస్లే, జాయింట్ సెక్రటరీ కీర్తి నరేశ్, తెలంగాణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు రాఘవచారి తదితరులు ఉన్నారు.

## సైబర్ నేరగాళ్ల వలలో చిక్కొద్దు



బాలిక విద్య కార్యక్రమంలో భాగంగా 'రూమ్ టు రీడ్' సంస్థ ఆధ్వర్యంలో 'సైబర్ భద్రత–నేను నా డిజిటల్ ప్రపంచం' అనే అంశంపై అమీర్‌పేట్ పరిసరాల్లో సంస్థ ప్రతినిధులు విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. వివిధ మాధ్యమాల ద్వారా సంస్థ ప్రతినిధులు డివిజన్‌లోని ప్రాంతాల్లో ఆటో ద్వారా బాలికలు సైబర్ చీటింగ్ కార్యకలాపాలకు గురికాకుండా జాగ్రత్త పడే అంశాలపై విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. అధికారిణి సరిత, సీనియర్ ప్రోగ్రామ్ అసోసియేట్ లక్ష్మయ్య, సామాజిక ప్రచారకర్తలు రాధిక, స్వప్న మంజరి, మమతలు పాల్గొన్నారు. – అమీర్‌పేట్, అక్టోబర్ 17

## నవంబర్ 5న విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మహాజన బహిరంగ సభ

ఖైరతాబాద్, అక్టోబర్ 17: తెలంగాణ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మహాజన బహిరంగ సభను నవంబర్ 5న సరూర్‌నగర్ స్టేడియంలో మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహిస్తున్నట్లు విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవనం ట్రస్ట్ చైర్మన్ లాల్‌కోట వెంకటాచారి తెలిపారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు గడిచినా విశ్వబ్రాహ్మణులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారన్నారు. ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల నిధులు కేటాయించాలన్నారు. గీత కార్మికుల మాదిరిగా 50 ఏండ్లు పైబడిన విశ్వబ్రాహ్మణులకు పింఛన్ సౌకర్యం కల్పించాలన్నారు. వడ్రంగి వృత్తి చేసే వారిపై అటవీ శాఖ వేధింపులు అరికట్టి, మూతబడ్డ సామిల్స్‌ను తెరిపించాలన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన విశ్వబ్రాహ్మణ చేతివృత్తుల వారికి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘాల ప్రతినిధులు దానకర్ణ చారి, మదన్‌మోహన్, హనుమండ్లు, భాస్కరా చారి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఎర్రగడ్డ: జూబ్లీహిల్స్ నియోజకర్గంలో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఇప్పటికే తన ప్రచారంలో దూసుకుపోతున్న విషయం తెలిసిందే.. బోరబండ డివిజన్‌లో ప్రచా రం మొదలు కావాల్సి ఉంది. గోపీనాథ్ ప్రచారానికి ముందస్తుగా డివిజన్ నేతలు బూత్ కమిటీల సమావేశాలను నిర్వహిస్తున్నారు.

# ఆర్థికంగా ఎదిగేందుకు బ్యాంకులు దోహదం




సావనీర్‌ను విడుదల చేస్తున్న రిటైర్డ్ ఐఏఎస్ అధికారిణి లక్ష్మీ పార్థసారథి,పాల్గొన్న బ్యాంక్ అధికారులు

బేగంపేట్ అక్టోబర్ 17: ప్రతి వ్యక్తి ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తోడ్పాటును అందించడంతో పాటు మానవ జీవన వికాసానికి బ్యాంకులు ఎంతో దోహద పడుతాయని రిటైర్డ్ ఐఏఎస్ అధికారిణి లక్ష్మీ పార్థసారథి అన్నారు. మంగళవారం సికింద్రాబాద్ ప్యారడైజ్‌లో ఉన్న హర్యానా భవన్‌లో పద్మావతి కో ఆపరేటివ్ బ్యాంక్ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మీ పార్థసారథి మాట్లాడుతూ... యువ పారిశ్రామిక వేత్తలకు చిరు వ్యాపారులకు తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తూ వారు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకొనేందుకు బ్యాంకులు ఎంతో కృషి చేస్తున్నాయని అన్నారు. పద్మావతి కో ఆపరేటివ్ బ్యాంక్ తన చేతుల మీదుగా ప్రారంభమై ఇప్పుడు 25 ఏండ్ల సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు జరుపుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా బ్యాంక్ చైర్మన్ చకిలం వెంకటేశ్వర్‌రావు, సీనియర్ మేనేజర్ పుల్లయ్య 25 ఏళ్లలో బ్యాంకు సాధించిన విజయాల గురించి వివరించారు. 1998లో ప్రారంభమైన బ్యాంకు ఇప్పుడు 3200 మంది షేర్ హోల్డర్‌లతో సుమారు 100 కోట్ల టర్నోవర్‌కు చేరుకుందన్నారు. బ్యాంక్ వైస్ చైర్మన్ మెహన్‌కుమార్, ఫౌండర్ డైరెక్టర్ గాదే శ్యామ్, సీఈవో సూర్యనారాయణ, డైరెక్టర్‌లు ఆనంద్‌కుమార్, శ్యామ్, నాగభూషణం, ఆంజనేయులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మంగళగౌరీ దేవి అలంకరణలో అమ్మవార్లు



దసరా నవరాత్రి వేడుకల్లో భాగంగా వివిధ దేవాలయాల్లో అమ్మవార్లు పలు రూపాల్లో భక్తులకు దర్శనమిస్తున్నారు. వేడుకల మూడో రోజున బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారు శ్రీ మంగళగౌరీ దేవి అలంకరణలో.. అమీర్‌పేట్ శ్రీ హనుమాన్ దేవాలయంలో కొలువుదీరిన కనక దుర్గమ్మ అమ్మవారు శ్రీ గాయత్రీదేవి అలంకరణలో .. సనత్‌నగర్ హనుమాన్ దేవాలయంలో కొలువుదీరిన దుర్గమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వివిధ రూపాల్లో కొలువుదీరిన అమ్మవార్లను భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. –అమీర్‌పేట్, అక్టోబర్ 17

## బతుకమ్మ సంబురాలు



భోలక్‌పూర్‌లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు తెలంగాణ సంప్రదాయ దుస్తులు ధరించి, కోలాటం ఆడుతూ, బతుకుమ్మ పాటలు పాడుతూ నీటిలో నిమజ్జనం చేశారని పాఠశాల కరెస్పాండెంట్ డాక్టర్ మంచాల శ్రీనివాసులు తెలిపారు. –బన్సీలాల్‌పేట్



చాచానెహ్రూనగర్ కమ్యూనిటీ హాలులో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్, రెయిన్‌బో కమ్యూనిటి కేర్, లెర్నింగ్ సెంటర్‌లో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. పువ్వులను కీర్తిస్తూ పాటలు పాడుతూ, కోలాటం ఆడుతూ ఉత్సాహంగా సందడి చేశారు. నిర్వాహకులు కబీర్, శివరాణి, సుజాత, సంధ్య, సావిత్రి, తస్లీమ్, వెంకటలక్ష్మి, పద్మ పాల్గొన్నారు.

–బన్సీలాల్‌పేట్,అక్టోబర్ 17:

**జెక్‌కాలనీలో ..**




సనత్‌నగర జెక్‌కాలనీలో బతుకమ్మ సంబురాలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. వేడుకల నాల్గో రోజు మంగళవారం కాలనీలోని స్ట్రీట్ నెంబర్ 1లోని ఎస్‌వీఎస్‌ఎస్ అపార్ట్‌మెంట్స్ ఎదుట జరిగిన బతుకమ్మ వేడుకలకు కాలనీ మహిళలు తాము పేర్చి బతుకమ్మలతో తరలివచ్చారు. ఈ వేడుకలు నిర్విఘ్నంగా కొనసాగుతుండడంలో బతుకమ్మ ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు చింతిరెడ్డి ప్రభ, అన్నపూర్ణలు విశేష చొరవ తీసుకుంటున్నారు. – అమీర్‌పేట్, అక్టోబర్ 17